www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 10 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 253 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి...

- రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో దాడి
- రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలన్న దుండగులు
- రంగరాజన్ నిరాకరించడంతో దాడి

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 9:**



హైదరాబాదులోని సుప్రసిద్ధ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై దాడి జరిగింది.

6 లో..

## హక్కులు- గ్యారంటీ లను రక్షించుకునేందుకు

# దక్షణాది రాష్ట్రాలు ఏకం కావాలి

**తిరువనంతపురం లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి**







(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (MBIFL 2025)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, ప్రసంగించారు. అలాగే, మాతృభూమి ఎడిటర్ మనోజ్ కె.దాస్ , కొందరు సభికులు ముఖాముఖి అడిగిన ప్రశ్నలకూ ముఖ్యమంత్రి సమాధానాలిచ్చారు. "దశాబ్దాలపాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా? అని ప్రశ్నించారు, ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు, అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు,పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్ధవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామనీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు,దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం

5 లో..



## ఢిల్లీ గెలుపుతో రాష్ట్ర బీజేపీ ఆఫీస్ వద్ద

# సంబరాలు

- పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, విశ్వేశ్వర్ రెడ్డి లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9**
2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకున్న సందర్భంగా ఆదివారం నాడు హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీజేపీ సంబరాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఎంపీ లు డా.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,సీనియర్ బీజేపీ నేతలు ,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు, ఈ విజయం ప్రధాని నరేంద్ర మోదీనీతివంతమైన పాలనకు నిదర్శనం. తెలంగాణలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇది స్ఫూర్తినింపుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ



మహిళా నాయకురాలు, పార్టీ నేతలు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ సందడి చేశారు, తెలంగాణ రాష్ట్రం లో సైతం రాబోవు రోజుల్లో బీజేపీ దే అధికారం అంటూ కిషన్ రెడ్డి ప్రకటించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చింతల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,


## కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో

# కుంభాభిషేకం

- 42 ఏండ్ల తర్వాత జరిగిన కుంభాభిషేకం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొన్నం, కొండా, శ్రీధర్ బాబు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ ,కొండా సురేఖ, శ్రీధర్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన





పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో మహాకుంభాభిషేకం జరుగుతున్నంత సేపు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్జేసీ రామకృష్ణారావు , జిల్లా అధికారులు స్థానికి ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు , భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలతో బీసీలకు

# పోలికేలా?

- మేం బొట్టు పెట్టుకుంటాం... మాకు జన్మ నక్షత్రముంది... మొలదారం కట్టుకుంటాం
- మీ అయ్య జాగీరా.....బీసీల్లో ముస్లింలను ఎట్లా చేరుస్తారు?
- బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి?
- ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా?
- ఇట్లయితే గ్రామాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు?
- హిందువులు అడుక్కోవాలా? బిచ్చమెత్తుకోవాలనుకుంటున్నారా?
- జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలోనే ఈ కుట్రను అడ్డుకోకపోవడంవల్లే ఈ దుస్థితి
- ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయి
- కాంగ్రెస్ పాలనలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ
- స్కూళ్లలో చాక్ పీసులకు పైసల్లేవ్.. విద్యాశాఖకు మంత్రి లేరు
- అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యా వ్యవస్థ బంధీ అయ్యింది
- ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- ఓట్ల కోసం మీ వద్దకు వస్తే హామీలేమయ్యాయని గల్లా పట్టి నిలదీయండి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించండి
- మీకోసం పోరాడుతున్న బీజేపీకి, మీ సంక్షేమం కోసం పనిచేస్తున్న మోదీకి మద్దతివ్వండి

6 లో..

## ఆర్థోపెడిక్ వాకథాన్ కార్యక్రమంను ప్రారంభించిన మంత్రి పొన్నం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
మూనోట్ హెల్త్‌కేర్ ఫౌండేషన్ (MIII) సంస్కృతి బిజినెస్ సొల్యూషన్స్‌తో కలిసి జలవిహార్ నుండి 3 కిమీ, 5 కిమీ మరియు 7 కిమీల ఆర్థోపెడిక్ వాకథాన్ కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు,ప్రజలు ఎదుర్కొంటున్న ఎముకలు, కీళ్ల సంబంధిత సమస్యలపై వాకథాన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిశ్రమలు & వాణిజ్యం (I&C) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిజయేష్ రంజన్ పాల్గొన్నారు, ఈ

6 లో..

## బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

- తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం
- అనంతరం ప్రెస్ మీట్
- బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు
- బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 9:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపు

- ములుగు జిల్లా పర్యటనలో సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
గోవిందరావుపేటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను ఆదివారం నిర్వహించారు,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాల ని మంత్రి సీతక్క కోరారు, రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని వాటిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని మంత్రి సీతక్క సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీ కమిషన్, కులగణన, ఉద్యోగ నియామకాలు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.క్రమశిక్షణ పాటించాలి,బీఆర్ ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు మంత్రి సీతక్క పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీధి లైట్స్ ప్రారంభించిన మాజీ మంత్రి మల్లారెడ్డి





**మేడిపల్లి, వెలుతురు:-**
మాజీ కార్పొరేటర్ లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి తమ స్వంత నిధులతో 8వ డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు హైమాక్స్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యి స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు.. ఈ మేరకు కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం కార్పొరేటర్ మాధవి రఘుపతిరెడ్డితో పాటు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అథిదులకు చిరు సన్మానం చేశారు కాలనీ వాసులు.. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, రఘువర్ధన్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

### - కొత్తా కిషోర్ గౌడ్



**మేడిపల్లి, వెలుతురు:-**
క్రాంతి కాలనీ అసోసియేషన్ ఎలక్షన్ లో గెలుపొందిన వారిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ప్రత్యేకంగా కలిసి అభినందించారు.. ఈ మేరకు జరిగిన ఎన్నికలో అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి రంజిత్ గౌడ్, కోశాధికారి చంద్రశేఖర్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## మహిళా క్రికెటర్ ధృతి కేసరిని సన్మానించిన కాంగ్రెస్ నేత వీ, హెచ్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
మహిళల క్రికెట్ అండర్- 19 ప్రపంచ కప్ లో భారతదేశం తరఫున పాల్గొన్న ధృతి కేసరి ని రాజ్యసభ సభ్యులు వి ,హనుమంతరావు సన్మానించారు,మలేషియాలో ఛాంపియన్స్ గా నిలిచిన ఇండియా క్రికెట్ జట్టులో ధృతి కేసరి సభ్యురాలు గా ఉన్న ఆమె భవిష్యత్తులో మరింత గా రాణించాలని దేశానికి పేరు తేవాలనిహనుమంతరావుఅభినందించారు,ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి శంభులశ్రీకాంత్ గౌడ్,శ్రీకాంత్ కేసరి పాల్గొన్నారు,

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ని కలిసిన రోహిత్ గౌడ్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 9:**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని ఆదివారం నాడుమర్యాదపూర్వకంగా కలిసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శి సందిల రోహిత్ గౌడ్ ,ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని కోరారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్న వివిధ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు, అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత యువజన నాయకులు తీసుకోవాలని శివ చరణ్ రెడ్డి సూచించినట్లుగా రోహిత్ గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన శివ చరణ్ రెడ్డి ని శాలువాతో రోహిత్ గౌడ్ సన్మానించారు,

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

### - జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**
కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న రైతులకు చేస్తానన్న రుణమాఫీ ఇంకా సగానికి సగం అమలు కాలేదని,రైతు భరోసా ఎకరాకు పదిహేను వేలు ఇస్తానని పన్నెండు వేలు మాత్రమే ప్రకటించారని, రైతు భరోసా ఇప్పటికే ఒక పంట ఎగ్గొట్టారని.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థానంలో ఉచితంగా ఇస్తానని చెప్పిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సంవత్సరం దాటిన ఆచరణ రూపంలో రాలేదని,పోడుభూము లకు పట్టాలిస్తానని,ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ మహిళలకు,ఉద్యోగులకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఊసే లేదన్నారు. వెంటనే వీటిని అమలు చేయాలని లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం

## అవినీతి పాలనకు చరమ గీతం పాడిన ఢిల్లీ ఓటర్లు

- ఇదే స్ఫూర్తితో రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి విజయం ఖాయం
- బచ్చిగళ్ల రమేష్ బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 09:**
ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బిజెపి విజయ డంక మోగించడం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని త్వరలో జరగబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయాన్ని ఎవరు ఆపజాలరని బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ తెలిపారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం బిజెపి వైపు ఉందని భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 8 ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్న నేపథ్యంలో రాబోయే ఎన్నికల నాటికి బిజెపి బలోపేతం అవుతుందని ఆ లోపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సత్తా చాటడం ఖాయమని అన్నారు.
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బిజెపి సంస్థాగతంగా బలోపేతం అవుతుందని ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రాష్ట్ర స్థాయి నాయకులు పర్యటించారని తెలిపారు. తెలంగాణలో రాబోయే సాధారణ ఎన్నికలు బిజెపి అధికారం లోకి తీసుకు రావడమే ధ్యేయంగా పార్టీ ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు. త్వరలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా భారతీయ జనతా పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని, అధికారం లో ఉన్న కాంగ్రెస్ పరిపాలనలో పూర్తిగా విఫలం అయ్యిందని, ఇక రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ఉనికి ప్రశ్నార్థకమయిందని, అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీలో కంగుతినేలా ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు క్షేత్రస్థాయిలో అధికార కాంగ్రెస్ పార్టీ పై ఎంతో వ్యతిరేకత ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ తీసుకుంటున్న విధానాలను ప్రజలు ప్రశంసిస్తున్నారని తెలిపారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి


- మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

**నారాయణ ఖేడ్ వెలుతురు ఫిబ్రవరి 09:**
బీసీలకు 42%చట్టబద్ధమైన రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా కల్పించాలి. కామారెడ్డి డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలుచెయ్యాలి, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ గారు బీసీల కోసం పార్లమెంట్ లో గళం ఎత్తుతుంటే సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రం లో జరిగే కులగణన దేశంలోనే ఆదర్శంగా ఉంటుంది అని రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం నమ్మకం పెట్టుకుంటే వారి నమ్మకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లారు, తెలంగాణ రాష్ట్రం లో జరిగిన కులగణన లో ఉద్దేశపూర్వకంగానే, 7% ఉన్న అగ్ర కులాల జనాభా 17% అని ఎక్కువగా చూపించారు, చట్టవ్యతిరేకమైన %జుఔొ% రిజర్వేషన్లను క్రమబద్ధీకరణ కోసమే మోస పూరిత లెక్కలు చూపించారు,2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రకారం 57% బీసీలు ఉన్నారు అని తేలింది, శ్రీకృష్ణ కమిటీ నివేదికల ఆధారంగా బీసీలు 56%గా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నారు అని చెప్పింది, బీహార్, కర్ణాటక అనేక సర్వేలు బీసీలను 60%పైగా తేల్చాయి కానీ తెలంగాణా రాష్ట్రంలో రేవంత్ సర్కార్ మాత్రం బీసీలను 46%గా చూపించే ప్రయత్నం చేసింది



కుట్ర జరుగుతోందని బీసీ ప్రజలు ఏకదాటి పైకివచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పోరాడారు, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిస్తే బాగుంటుంది,అని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఈ కార్యక్రమంలో, ఓయూ జాక్ ఛైర్మెన్ పాలడుగు శ్రీనివాస్, నగిరి ప్రవీణ్ కుమార్, వంగర సిద్దార్థ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణపతి బిక్కు మాత్రే మహారాజ్, రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరిత ముదిరాజ్, అంబాదాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దూదేకుల సోఫీ, మరియు నవాజ్, పి. సాయిలు, పి. పండరి గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది,

## బాబాఆమ్టే కు ఘనంగా నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
బాబా ఆమ్టేగా ప్రసిద్ధులైన మురళీధర్ దేవదాస్ ఆమ్టే వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మహనీయుడికి నివాళులు అర్పించారు. సమాజంలో చిన్న చూపుకు గురైన కుష్టురోగులను చేరదీసి, ఆనంద్‌వన్ ఆశ్రమంలో వారికి సేవలందించిన గొప్ప మానవతావాది బాబా ఆమ్టే ని, ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడి దీన జనుల బాంధవుడిగా పేరు పొందారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ వెంట నడిచి, జీవితాంతం మహాత్ముడి ఆశయాల సాధన కోసం బాబా ఆమ్టే కృషి చేశారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.


## షిరిడి నగర్ కాలనీ ముఖాద్వారం ను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
హయత్ నగర్ డివిజన్ లోని షిరిడి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ ముఖద్వారం ను ఆదివారం నాడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ షిరిడి నగర్ కాలనీ ముఖద్వారం నిర్మాణమునకు సహకరించిన కాలనీవాసులకు ఎల్ల వేళలా అండగా ఉంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కౌన్సిలర్ బొడ్డ బిక్షపతి , హయత్ నగర్ గ్రామ నాయకులు నక్క రవీందర్ , పారంద అంజయ్య , పారంద రమేష్ ,బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి పారంద మహేష్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వీరబాబు , నరసింహులు , రామ కృష్ణ , ప్రవీణ్ రెడ్డి , యుగేందర్ ,విక్రమ్ రెడ్డి ,సత్యనారాయణ , సునీల్ , లక్ష్మీనరసింహారెడ్డి , మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెట్ మండల బీఆర్ ఎస్ పార్టీ సమావేశం

### - కొత్త కిషన్ గౌడ్



**వెలుతురు,అబ్దుల్లా పూర్ మెట్, ఫిబ్రవరి 9:**
సోమవారం నాడు అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని వై ఎన్ ఆర్ గార్డెన్ లో అబ్దుల్లాపూర్ మెట్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ తెలిపారు ఈ సమావేశంకు ముఖ్యఅతిథులుగా బిఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ,మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లు పాల్గొనున్నారని కిషన్ గౌడ్ తెలిపారు, ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కిషన్ గౌడ్ కోరారు,

## రాష్ట్ర ఉద్యమ కారులు- విద్యా విభాగం ఆధ్వర్యంలో సమావేశం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
యుజిసి ముసాయిదా - ఫెడరల్ స్ఫూర్తి పై సమావేశంను ఆదివారం నాడు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్. విద్యావిభాగంనిర్వహించిందిఈ కార్యక్రమం లో రాష్ట్రం లోని ముఖ్య ఉద్యమ కారుల నాయకులు, తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం ముఖ్య నేతలు మరియు తెలంగాణ వాదులు తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన ఆర్ ఎం పి, పి ఎం పి ఉమ్మడి సంఘాల ప్రతినిధులు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎల్ సి , ప్రొపెసర్ కొదండరాం మరియు తెలంగాణ రాష్ట్ర అర్.ఎం.పి మరియు పి.ఎం.పి ఉమ్మడి సంఘాల వేదిక ఆద్వర్వంలొ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి రాష్ట్రం లో అర్.ఎం.పి మరియు పి.ఎం.పి సమస్యలను వివరించి సమస్యలను పరిష్కరిచాలని విన్నవించారు , జరిగింది అదేవిదంగా ఇందిరాపార్క్ వద్ద జరుగబోయె బహిరంగసభకు హాజరు కావాలని విన్నవించారు , దానికి మంత్రి రాజనర్సింహ సానుకులంగా స్పందించి మి సమస్యలు అతి తొందరగా పరిష్కరిచే విధంగా చర్యలు తిసుకుంటామని తెలిపారు ,ఈ కార్య క్రమంలొ జనవిజ్ఞాన రమెశ్ ,ఉమ్మడి సంఘాల రాష్ట్ర అద్యక్షులు ఉక్కుల అశోక్, శంకర్ ముదిరాజ్,డి.సదానదం, బాలబ్రం హచారి, వెంకట్ రెడ్డి, పి.మోహన్, బాస్కర్, భాలక్రిష్ణ,అబ్దుల్ ఖని, మంద మహెందర్, రవిందర్ గౌడ్, తదితరు పాల్గొన్నరు

# జహీరాబాద్ లో పద్మశాలిల 30వ వనభోజనాలు కార్యక్రమం

- పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జ్ ఏ.చంద్రశేఖర్..



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలో పద్మశాలి కులస్తుల వనభోజనాల కార్యక్రమానికి మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జ్ ఏ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంద్రశేఖర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం అడ్డగా ఉంటుందిని ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ద్వారా బిసిల్లోని అన్ని కులాల వారికి సమన్యాయం జరుగుతుందని, అందరికీ ప్రభుత్వం ఫలాలు అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, రాములు నేత, ఐఎన్టియుసి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, ఎయంసి డైరెక్టర్ శేఖర్, సాంసాన్, రాచయ్య, ఇనాయిత్,మొయిజ్, గౌస్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు జానార్దన్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# బొంపల్లి వారి దోతీ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**
రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారి అన్నయ్య వదినమ్మ జగన్ – సృజని కుమారుడు రితిన్ జాయ్ యొక్క దోతి ఫంక్షన్ లో జహీరాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని రితిన్ జాయ్ ని , ప్రిషా జాయ్ ని, మార్టిన్ లూథర్ జాయ్ ని ఆశీర్వదించారు. బొంపల్లీ దోతీ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావుకి డైరక్టర్ ప్రకాష్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ మోజేష్, శేకప్ప, రోహిత్, ప్రభాకర్, డైరక్టర్ ప్రకాష్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో జరిగిన కళాకారుల శిక్షణ శిబిరం

- శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాస్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 9:**
వరంగల్ జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల శిక్షణ శిబిరంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసు పాల్గొన్నారు, కళాకారులు ప్రజా సమస్యలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీనివాస్ కోరారు, అలాగే కళాకారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు, అదేవిధంగా కళాకారులు కాలానుగుణంగా తమ ప్రతిభ చాటాలని శ్రీనివాస్ తెలిపారు, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కు చెందిన కళాకారులు పాల్గొన్నారు,



# బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో సంబరాలు..

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చరిత్ర తిరగరాసింది
- తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమే...
- కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్ లో ఎంఐఎం డివిజన్లో కూడా బిజెపి జెండాను ఎగరేస్తాం...
- బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి ముజీబ్..

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 09:**





ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి , టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ ఢిల్లీ ఓటర్లు చారిత్రక మైన తీర్పునిచ్చిచారని , ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో క్రేజీ వాల్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల చేతిలో చావు దెబ్బతిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో స్థాయికి పడిపోయిందని , దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇక చోటు లేదని , హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల తో ఈ విషయం తెలిపోయిందన్నారు. పేదల బ్రతుకులు మారాలంటే బిజెపి రావాలని, ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యమని ఢిల్లీ ప్రజలు భావించారాన్నారు. బ్రహ్మాండమైన మెజార్టీతో బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ఈ సందర్భంగా ధాన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వ మేనని , జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమన్నారు .అదేవిధంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ముఖ్యం గా కరీంనగర్లో ఎంఐఎం ఉన్నచోట్ల బిజెపి జెండా ఎగురవేస్తమనీ దీమ వక్తం చేశారు. ప్రధానంగా ఢిల్లీలో మైనార్టీ ప్రజలు, మత పెద్దలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల ఆయన మైనార్టీ ప్రజలు బిజెపి పార్టీని బలపరచడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్, తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా ,ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకులు రాంపాల్ సింగ్ ,అర్షద్ , శైజాద్ తదితరులు పాల్గొన్నారు

# మార్నింగ్ వాకర్స్ ని కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య,



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 09:**
బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లు ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు , ఉద్యోగ ఉపాధ్యాయులు నుండి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన పట్టబద్రుల్లో, టీచర్స్ లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపి యే అన్నారు.అందుకే పట్టభద్రులు టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, వైద రామానుజన్ , బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 9**
ప్రభుత్వ పాఠశాల బాలురు చిట్యాల మండలానికి చెందిన బాలురు మొత్తం 36 మంది థైక్వాండో క్రీడల్లో పి సుధాకర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందినారు వీరిలో 13 మంది, ఎల్లో బెల్ట్ 13 మంది, ఎల్లో వన్ బెల్ట్ ,ఏడుగురు గ్రీన్ బెల్ట్, ఇద్దరు గ్రీన్ వాన్ బెల్ట్, ఒక్కరు బ్లూ బెల్ట్ పొందినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి సుధాకర్ ఇతరు పెద్దలు హాజరై విద్యార్థులను అభినందించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేసినారు.

# మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ కుటుంబానికి పరమార్శ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్
- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గూగులోత్ వీరు నాయక్





**కురవి మండలం వెలుతురు ఫిబ్రవరి 09:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కిమా తండా కి చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మరణించగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్ధిస్తూ పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,కేసముద్రం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్,ఈ కార్యక్రమంలో వీరి వెంట రమణ,ఇస్లావత్,ఎర్రం శెట్టి అశోక్,నవీన్,రాజు తదితరులు ఉన్నారు..

# పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలి

- అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్





**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**
ఆదివారం రోజున అదిలాబాద్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనపై ఉన్నదని రాష్ట్రంలో మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల పట్ల ఎలాంటి శ్రద్ధ వహించడం లేదని మాట ఇచ్చి మార్చిపోయిన, నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించడానికి పట్టభద్రులు, టీచర్లు సిద్ధంగా ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురుచూస్తున్నారు. మరియు నిన్న ఢిల్లీలో బిజెపి పార్టీ అఖండ విజయంతో పార్టీ నాయకులలో కార్యకర్తలలో ఎంతో ఉత్సాహం పెరిగిందని. రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను విజయం దిశగా నడిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 9**
మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తిని నరేష్ కుమారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా, ఆ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య. మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ .జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కే చాందు, నాయకులు బత్తుల వెంకన్న, పులిపలుపుల వీరస్వామి, కోయగూరి వెంకటేష్, మారోజు అనంత చారి, బత్తిని మహేష్, ఆవుల శ్రీధర్, బుర్ర శ్రీశైలం, గుజ్జల సంజీవరెడ్డి, నల్ల సైదులు ,ఎండి మోసబ్ చిత్ర కంటి స్వామి, ఎండి అంజాద్ ,నాగరాజు ,అశోక్ ,ప్రదీప్ శ్రీను ,సాయి, లింగస్వామి, మచ్చ గిరి ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని మొగుడంపల్లి మండలంలోని హరిచంద్ నాయక్ తాండలో జరిగిన వివాహ వేడుకలో జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి హాజరై వధువు వరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఉగ్గెలి రాములు, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ రాథోడ్, నాయకులు మైసయ్య, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## సీఎంగా వర్గానికి కొమ్ము కాస్తారా...

గతేడాది మణిపూర్‌లో జరిగిన అల్లర్లు ఎంతటి హింసకు దారితీశాయో.. ఎన్ని వందల మంది ప్రాణాలను తీసుకున్నాయో.. భారత్ మొత్తం చూసింది. అయితే.. ఆ అల్లర్ల వెనుక ఎవరున్నారు? హింసను ప్రేరేపించింది ఎవరనేదానిపై.. ఆ రాష్ట్ర సీఎం బీరెన్ సింగ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ఆయన పేరుతో ఓ ఆడియో క్లిప్ వైరల్ అవడమే ప్రధాన కారణం. మెయితీలు, కుకీల మధ్య జరిగిన హింసను.. సీఎం బీరేన్ సింగే ప్రేరేపించారని లీకైన ఆడియో క్లిప్ హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు.. మెయితీలకు అవకాశమివ్వండి అంటూ ఆదేశించే ఆడియో క్లిప్ వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అథారిటీకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు. అలా.. రెండు తెగల మధ్య ఘర్షణ.. మరింత హింసాత్మకంగా మారింది.మణిపూర్‌లో సంక్షోభం తలెత్తేందుకు అనేక కారణాలు ఉన్నాయి. సుమారు 35 గిరిజన తెగలున్నా.. ప్రధాన తెగలు మూడే. అవే.. మెయితీ, కుకీ, నాగ తెగలు. మణిపూర్ మొత్తం జనాభా 33 లక్షలు ఉంటే.. అందులో 53 శాతం మెయితీలే ఉన్నారు. వీరంతా.. రాష్ట్రం మధ్యలోని ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. పైగా.. మణిపూర్‌లో ప్రభావవంతమైన వర్గంగా ఉన్నారు. ఈ కుకీ, నాగాతో పాటు ఇతర తెగలన్నీ కలిపి.. 47 శాతంగా ఉన్నారు. వీరంతా.. ఇంఫాల్ లోయ చుట్టూ ఉన్న కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రస్తుతం.. ఎస్సీ, ఓబీసీ హోదాతో ఉన్న మెయితీలు, నాగా, కుకీల మాదిరిగానే.. తమకు కూడా ఎస్టీ హోదా కావాలని కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఇదే.. వివాదానికి దారితీసింది. మణిపూర్‌ని అట్టుడికిపోయేలా చేసింది.మెయితీల డిమాండ్‌కు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలపాలని.. మణిపూర్ హైకోర్ట్ ఆదేశించింది. దీనిపై.. అప్పటికి ప్రభుత్వం స్పందించలేదు. ఒకవేళ.. మణిపూర్ సర్కార్ మెయితీలకు సానుకూలంగా స్పందిస్తే.. తమకు నష్టం జరుగుతుందని కుకీ, నాగ తెగలకు చెందిన వారు ఘర్షణ పడటంతో హింస మొదలైందనే వాదనలున్నాయి. ఇప్పటికే.. ప్రభుత్వంలో, సమాజంలో బాగా పలుకుబడి ఉన్న మెయితీల ప్రాబల్యాన్ని మరింత బలోపేతం చేస్తే.. కుకీలు ఎక్కువగా ఉండే కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు, అక్కడే స్థిరపడేందుకు వారికి అనుమతించినట్లవుతుందని.. కుకీలు వ్యతిరేకిస్తున్నారు.అదీగాక.. 53 శాతం ఉన్న మెయితీల చేతుల్లో 10 శాతం భూమి ఉంటే.. 47 శాతం ఉన్న నాగ, కుకీ, ఇతర తెగల చేతుల్లో 90 శాతం భూమి ఉంది. ఇంఫాల్ లోయలో పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులు, నిరుద్యోగం, వలసలు, ఇతర కారణాలతో మెయితీలు కూడా కొండ ప్రాంతాలకు విస్తరించాలనుకుంటున్నారు. కానీ.. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఎస్టీలు మాత్రమే కొండ ప్రాంతాల్లో భూముల్ని కొనుగోలు చేయాలి. అందువల్ల.. తమకు కూడా షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించాలనేది మెయితీల డిమాండ్. దీనిని.. కుకీ, నాగ తెగలు వ్యతిరేకిస్తున్నాయి.కుకీ తెగ ఆందోళనకు ఇతర కారణాలూ ఉన్నాయి. మణిపూర్ ప్రభుత్వం డ్రగ్స్‌పై చేపట్టిన యుద్ధంతో.. తమ కమ్యూనిటీలను సమూలంగా నాశనం చేయాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. మయన్మార్ నుంచి పెరిగిన అక్రమ వలసలు కూడా ఉద్రిక్తతల్ని మరింత పెంచాయి. పెరుగుతున్న జనాభాతో.. రాష్ట్రంలో భూ వినియోగంపై ఒత్తిడి పెరిగింది. ఇలా.. అనేక కారణాలున్నాయి. అయితే.. అల్లర్లు చెలరేగిన తర్వాత.. అవి హింసాత్మకంగా మారేందుకు దారితీసిన పరిణామాలేంటనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం ఇప్పుడు.. సీఎం మెడకే చుట్టుకునేలా ఉందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మెయితీలకు అనుకూలంగా పనిచేసిందెవరు? కుకీ తెగకు వ్యతిరేకంగా నిలిచిందెవరు? సీఎం బీరేన్ సింగ్ ఆడియోలో నిజమెంత? అనేది తెలిస్తే గానీ.. ఈ సంక్షోభానికి ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుందనే దానిపై స్పష్టత రాదంటున్నారు.

# రైతు కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే డా. మురళీ నాయక్

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం.
- ఎస్సారెస్పీ నీళ్లను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.
- ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కెనాల్ లో ఉన్న మట్టిని తొలగిస్తున్నారు
- తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు DBM40 కెనాల్ కాలువలను సందర్శించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే రేవంత్ సర్కార్ ధ్యేయం అని ఎమ్మెల్యే డా "భూక్యా మురళి నాయక్ అన్నారు.







**తీగరాజుపల్లి వెలుతురు ఫిబ్రవరి 09:**

ఆదివారం రోజున వరంగల్ జిల్లా తీగరాజుపల్లి నుంచి వచ్చే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు అందే సాగునీరు DBM40 కెనాల్ కాల్వ ద్వారా మహబూబాబాద్ జిల్లాకి రావాల్సిన నీరు కెనాల్ కాలువల ద్వారా రావల్సిన నీరు మట్టితో నిండి ఉండడం తో నీరు రాక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ గారి వెంట మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కేసముద్రం, నెల్లికుదురు మండలల నాయకులను, రైతులను వెంట పెట్టుకొని తీగరాజుపల్లి వద్ద ఉన్న కాకతీయ మైన్ కెనాల్ నీ పరిశించి అక్కడనుండి కెనాల్ వెళుతున్న మార్గం సీతారాంపురం, ఎలుగురు, గుండా వచ్చే కెనాల్ నీ పరిశీలించి తిమ్మాపూర్ వద్ద ఉన్న గేట్ వద్దకు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి సంఘటన స్థలాన్ని పిలిపించి గేట్ నీ లిఫ్ట్ చేపించి వట్టివాగుకు నీటిని విడుదల చెపించడం జరిగింది. అంతే కాకుండా నెల్లికుదూరు మండలంలోని దిగువ ప్రాంతాలలో ఉన్న పంట పొలాలకు నిరు చేరడం లేదని చెప్పడం తో అదే విధంగా నెక్కొండ మండలం గుడ్లకుంట గ్రామాల నుండి వచ్చే కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే కాలువలు నిండిపోయిన మట్టిని తన సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల మేర ఉన్న కెనాల్ కాలువలో మట్టిని తీపిస్తానని రెండు రోజుల్లో ఆ నీరు దిగువన ఉన్న పంట పొలాలకు చేరేలా చూస్తానని తెలిపారు. రైతులకు నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వాన్ని ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు,కాలువలని బిఆర్ఎస్ వాళ్లు వారి లబ్ధి కోసం వాడుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రతి ఒక్క సాగునీరు , త్రాగునీరు ప్రాజెక్టులు, కెనాల్ కాలువలు అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించినవే. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందనీ అంతేకాకుండా పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు భరోసా నిచ్చారు.

# 'మిజోరం' అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం సాధించిన జిల్లావాసి...

### చంద్రశేఖర్ రెడ్డికి అభినందన తెలిపిన పలువురు ప్రముఖులు...



**వెలుతురు, చారకొండ 09, ఫిబ్రవరి :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సియు) పూర్వ విద్యార్థి డాక్ట ర్ చంద్రశేఖర్ రెడ్డికి మిజోరం సెంట్ర ల్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం సాధించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తు మాట్లాడారు. నాగర్ కర్నూ లు జిల్లా, పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన యాద గిరిరెడ్డి, మంజుల దంపతుల కుమా రుడు డాక్టర్ చం ద్ర శేఖర్ రెడ్డి.. మండల కేంద్రంలోనే 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తి చేసినట్లు తెలిపారు. హైదరా బాద్ విశ్వవిద్యాలయంలో సోషి యాలజీలో డిగ్రీ, పీజీ, ఎంఫిల్, పీ హెచ్ డి పూర్తి చేసిన ఆయన అనం తరం గీతం విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసిన ట్లు చెప్పారు. బాబాయి భాస్కర్ రెడ్డి, తమ కుటుంబ సభ్యులు, బందు మిత్రుల, స్నేహితుల ప్రోత్సా హంతో మిజోరం సెంట్రల్ విశ్వవి ద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం సాధించి, ఇటీవల ఉద్యోగంలో చేరారు. ఉన్నత శిఖరా లకు ఎదిగిన చంద్ర శేఖర్ రెడ్డిని యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పూర్వ విద్యార్థులు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు 12నెలల జీతం ఇవ్వాలి

- ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలి
- టీపియుఎస్ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి తోట్ల దయాకర్ గౌడ్ ఫిబ్రవరి 9**



రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు 12నెలల జీతాన్ని యాజమాన్యాలు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షుడు బస్కూరి కేపీ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీపియుఎస్ 2025నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ టీచర్లపై వివిధ పాఠశాలల్లో జరుగుతున్నా దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని ఆయన కోరారు. ఏ ప్రైవేట్ పాఠశాలైన అకారణంగా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తొలగించరాదనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్,జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, యాదవ్,శెట్టి రాజశేఖర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. రమేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎం.సోమరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి కంచి వెంకన్న,కట్ట%శీ%కూరి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి బొడ్డు బాలకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల లక్ష్మణ్,రాపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేబిఎం ఎలక్ట్రికల్ బస్సులు నడిపేందుకు డ్రైవర్ల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

- అర్హత కలిగిన డ్రైవర్లు వెంటనే సంప్రదించాలి

**వెలుతురు న్యూస్ జిల్లా ప్రతినిధి తొట్ల దయాకర్ గౌడ్ ఫిబ్రవరి 9**


సూర్యాపేటలో త్వరలో ప్రారంభం కానున్న జేబిఎం ఎలక్ట్రికల్ బస్సులను నడిపేందుకు అర్హత కలిగిన డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సల్ మొబిలిటీ కంపెనీ ఆపరేషనల్ మేనేజర్ ఆర్.రాజీవ్ ప్రేమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల హెవీ లైసెన్స్ బ్యాడ్జి తో పాటు హెవి వెహికల్స్ నడిపిన అనుభవం ఉండాలని, పదవ తరగతి వరకు చదివి ఉండాలని, వయసు 25 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య ఉన్నవారు అర్హులుగా పేర్కొన్నారు. . అర్హులైన డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి, ఆధార్ కార్డు ఫోటోలతో సంప్రదించాల్సిందిగా కోరారు. అర్హత అనుభవం కలిగిన డ్రైవర్లు వెంటనే సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ 8639001701, 7382835217 కు సంప్రదించాలన్నారు.

# అనంత స్వర్ణ గిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 9**
మండలంలోని కక్కిరేణి గ్రామ మరియు తుమ్మలగూడెం , మాంద్ర గ్రామాల పరిధిలో ఉన్న అనంత స్వర్ణ గిరి శ్రీ మహాలక్ష్మి ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వేద పండితుల, మధ్య సన్నాయి మరియు హనుమాన్ భజన భక్త బృందం చే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి సుదర్శన హోమం , పూర్ణాహుతి బలిహరణ , మంగళ శాసనములు తోపాటు విష్ణు సహస్రనామాలు , స్తోత్ర పారాయణం, ఉత్సవ ప్రధాన హోమం , పూర్ణాహుతి విన్నపాలు , మంగళ శాసనములు లాంటివి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య , బండా సాగర్ రెడ్డి , జేర్రిపోతుల వెంకన్న , దాసరి రాజు , కమ్మల మల్లేష్ , యాట వెంకన్న , వర్రే నరసింహ , వేముల సైదులు , సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి శత సహస్ర సూర్య నమస్కారాల పోటీల్లో సూర్యాపేట యువకుల ప్రతిభ




**వెలుతురు సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9**
ఈ నెల ఫిబ్రవరి 9వ తారీకున రథసప్తమి సందర్భంగా వ్యాస మహర్షి యోగా సోసైటీ వారు సిద్దిపేట లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శత సహస్ర సూర్య నమస్కారాల పోటీల్లో సూర్యపేటకు చెందిన దేశగాని ఉప్పలయ్య 25 సంవత్సరాల వయసు పైబడిన విభాగంలో 1052 సూర్య నమస్కారాలు గరుడాచలం భాను ప్రసాద్ 25 సంవత్సరాల లోపు వయసు విభాగంలో 852 సూర్య నమస్కారాలు చేసి మెరిట్ సర్టిఫికేట్లు మరియు గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఈ పోటీల్లో 1484 మంది పాల్గొని మొత్తం నాలుగు లక్షల రెండు వేల ఒక్క వంద యాభై నాలుగు 4, 02,154 సూర్య నమస్కారాలు చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డు లో రికార్డు నెలకొలపడం విశేషం.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరివి భిక్షం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



**వెలుతురు న్యూస్ జిల్లా ప్రతినిధి తొట్ల దయాకర్ గౌడ్ ఫిబ్రవరి 9**

9-02-2025 ఈ రోజున లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొరివి బిక్షం యాదవ్ మరణించగా వారి భౌతికాయానికి,కాంగ్రెస్ జెండా కప్పి,పూలమాల వేసి,నివాళులర్పించిన నూతనకల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,జటంగి గణేష్ యాదవ్ లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది లింగయ్య గౌడ్, నూతనకల్ మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఉప్పుల పాపయ్య యాదవ్, లింగంపల్లి మాజీ సర్పంచ్ సూర్యాపేట జిల్లా నాయకులు ఉషాశ్రీ రామ కిషన్, తుంగతుర్తి మార్కెట్ డైరెక్టర్ కారింగుల ఏక సాయిలు గౌడ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బోల్లెద్దు నాగయ్య, లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కటౌజ్ సద్గుణ చారి, మాజీ విద్య కమిటీ చైర్మన్ వీరబోయిన రాంమల్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్,ఉప్పుల నాగయ్య,ఉప్పుల గంగయ్య యాదవ్,దేశపంగు ఎల్లయ్య,దేశపంగు మురళి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటికి రెప్పలా నియోజకవర్గ ప్రజలను చూసుకుంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

- ఆపరేషన్లు చేయించి వదిలేయకుండా ఆపరేషన్ అయిన వారికి రెండవ సారి వైద్య పరీక్షలు చేయించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల చూపు చల్లగా ఉండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు...
- ఆపరేషన్ అయిన వారికి రెండోసారి కంటి పరీక్షలు





**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 09:**

జనవరి 19న మునుగోడు లో ని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లో 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు.... ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఈరోజు (9-2-25, ఆదివారం) మరల వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని పరీక్షలు చేయించారు. కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ గతంలో జరిపిన వైద్య శిబిరానికి రాని వాళ్ళు కూడా( కొత్త వాళు ్ళ)రావడంతో 310 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు... వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు... 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం హైదరాబాద్ పంపించారు.. మిగతా వారిని మంగళవారం రోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తారు... వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అందరిని పరిశీలించి వారి కంటిచూపు మెరుగయ్యేంతవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకు లాగా మా అందరికీ కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా మళ్లీ మళ్లీ డాక్టర్లతో పరీక్షలు చేయిస్తున్న మనసున్న మంచి మారాజు మా రాజగోపాల్ రెడ్డి గారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గ ప్రజలు.

**(మొదటి పేజీ తరువాయి..)**

## హక్కులు- గ్యారంటీ లను రక్షించుకునేందుకు దక్షణాది రాష్ట్రాలు ఏకం కావాలి

తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశామన్నారు, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు, సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నామనీ సీఎం తెలిపారు,తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## వడ్లకొండ కృష్ణ(బంటి)ని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

- సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి తోట్ల దయాకర్ గౌడ్ ఫిబ్రవరి 9**




ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ (బంటి) ను కుల దురంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీపీటిఎఫ్ కార్యాలయంలో" కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువు హత్య ను నివారించడం ఎలా" అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. బంటి భార్య భార్గవి కిప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల, మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 ని అమలు చేయాలని కోరారు. వంటి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ అధ్యక్షతన జరిగినఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, సామాజిక అధ్యయన వేదిక కోరినర్ రేపాక లింగయ్య, సి యు సి నాయకులు షేక్ కరీం, డిటిఎఫ్ నాయకులు ఎస్.కె ఉమర్, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, సామాజిక కార్యకర్త గుండు వెంకన్న, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు బుద్ధ సత్యనారాయణ, డిడిఎఫ్ జిల్లా నాయకులు అనంత భాస్కర్, సామాజిక ఉద్యమకారులునామ నాగయ్య, మాల మానాడు జిల్లా నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ముందుండాలి

- లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రిజియన్ 4లో గోలి అమరేందర్ రెడ్డి

**వెలుతురు న్యూస్ జిల్లా ప్రతినిధి తోట్ల దయాకర్ గౌడ్ ఫిబ్రవరి 9**




సేవాకార్యక్రమాలను చేయడంతో పాటు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో లయన్స్ క్లబ్ లు ముందుండాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జీఎస్టీ కొఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రీజియన్ 4లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఏవరూ ఎలాంటి కార్యక్రమాలు చేసిన అవి మంచిగుంటే మిగతా క్లబ్ లు ఆచరిస్తాయన్నారు. సేవ చేయడం మానవధర్మమని మనవంతుగా సమాజానికి ఉపయేగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి సభ్యుడు ముందు వరుసలో ఉండాలన్నారు. ముఖ్యంగా పేదల ఆకలి తీర్చడం, విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, మహిళలకు ఉపాధి కల్పించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నల్లగొండలో నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చెప్పుకోదగిందని అభినందించారు. అలాంటి కార్యక్రమాలను మిగతా క్లబ్ లు కూడా చేపట్టి విజయవంతంగా కొనసాగించాలన్నారు. లయన్స్ క్లబ్ అంటేనే సేవాక్లబ్ అని ప్రజలకు అవసరమైన సేవలను అందించి లయన్స్ క్లబ్ ను ముందు వరుసలో ఉంచేందుకు ప్రతి సభ్యుడు పాటుపడాలన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు తీగల మోహన్ రావు, దోసపాటి గోపాల్, కోటేశ్వర రావు, యానాల మోహన్ రెడ్డి, నేతి రఘుపతి, కాపా మురళిక్రిష్ణ, మురళీధర్ రావు, ఎన్.బాలయ్య, గండూరి కృపాకర్, రాచకొండ శ్రీనివాస్, దేవిరెడ్డి రవిందర్ రెడ్డి,కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శభరి, మీలా వంశీ, బండారు రాజా, పటేల్ నర్సింహ్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, నూకల వెంకటరెడ్డి, చకిలం కవిత, యల్లారెడ్డి లతో పాటు ఆయా క్లబ్ ల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనంపల్లి గురుకుల పాఠశాలలో ఏం జరుగుతుంది?

- ఆ ప్రిన్సిపాల్ నిజంగా సీతయ్యనా?
- తల్లిదండ్రులను సామాజిక పేరు చెప్పి బెదిరింపులకు గురి చేస్తున్నాడా?
- రోడ్ ఎక్కిన తల్లిదండ్రులు?

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 09**



మండలం జనం పల్లి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పై తల్లిదండ్రులు అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రతి రెండో ఆదివారం మీటింగ్ నిర్వహించకుండా స్కూలుకు రాకుండా విద్యార్థుల పర్యవేక్షణ చేయవలసిన ప్రిన్సిపల్ కాస్త సామాజిక కోణంలో తల్లిదండ్రులను ఉపాధ్యాయులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఈరోజు జరిగిన ధర్నా కార్యక్రమంలో తల్లిదండ్రులు తెలిపినారు. ఈయనపై గ్రామ వాసులు చెప్పిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం అడ్మిషన్ల పేరుతో గ్రామంలో కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని సుమారు ఒక్కొక్క అడ్మిషన్కు 40 వేల నుంచి 60 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు పేర్కొనడం జరిగింది. ఇట్టి విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆ ప్రిన్సిపాల్ తనకున్న పలుకుబడిని ఉపయోగించుకొని, నేను అడ్మిషన్స్ అలా చేయడం లేదని, గత నాలుగు సంవత్సరాల సంధి తన యొక్క ప్రాబల్యాన్ని చూపించుకుంటూ బెదిరించుకుంటూ నేను సీతయ్యను నా ఇష్టం వచ్చిన టైం కు నేను పాఠశాలకు వస్తా నా ఇష్టం వచ్చిన టైం కు నేను పాఠశాల నుంచి వెలుత అంతా నా ఇష్టం అని వివరించడం జరుగుతుంది. డబ్బులు ఇచ్చిన వారిని తాత్కాలిక టీచర్స్ గా నియమిస్తూ వారి సాలరీలో 20 శాతం కోత విధిస్తూ ఎవరైనా ఎదురు తిరిగితే వారిని విధుల నుంచి రిమూవ్ చేస్తున్నాడని తల్లిదండ్రులు తెలిపినారు. వాస్తవానికి పాఠశాలలో బాత్రూంలో సమస్య వాచ్మెన్ సమస్య కోతుల సమస్య నాణ్యమైన భోజనం లేని సమస్య పాఠశాల ప్రాంగణం కబ్జాకు గురైన సమస్య తీవ్రస్థాయిలో ఉన్న నేను సీతయ్యను అని గ్రామానికి చెందిన ఒక అటెండర్ ద్వారా మిగతా వారిని బెదిరింపులకు గురి చేస్తున్నాడు. ఆయన అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు అంతా తానై ఏ సమస్య వచ్చినా తానే ముందుకు వేసుకుంటూ ముందుకు వస్తున్నాడు. రామన్నపేటకు ఎంతో కాలం తర్వాత ఒక గొప్ప నాయకుడు దొరికిండు అన్న సమయంలో ఎంతో శ్రమకు వచ్చి ఈ ప్రాంతానికి గురుకుల పాఠశాల తీసుకువచ్చిన వ్యక్తి యొక్క ఆశయాలను ఆ గ్రామంలో ఉన్న కొంతమంది బ్రోకర్లు ఆయన యొక్క పేరును అన్ని విధాల వాడుకొని పాఠశాలలను నేడు బజారుకు ఈడ్చినారు. ప్రిన్సిపాల్ కి అన్ని విధాల సహకారం నేటికీ చేస్తున్నారు గురుకుల పాఠశాలలో ఏం జరుగుతుంది. అన్న కార్యక్రమానికి ఎంతో మంది పాత్రికేయ మిత్రులు ఆ పాఠశాలకు వెళ్ళగా వారిని కూడా అవహేళన చేస్తూ మాట్లాడిన చరిత్ర గురుకుల పాఠశాలలో ఏం జరుగుతుంది అని ప్రతిపక్ష పార్టీ నాయకులు కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు విద్యార్థి సంఘం నాయకులు డాక్టర్ తుంగభలు ఈ పాఠశాలను పర్యవేక్షణకు చేస్తున్నందుకు వస్తే గేట్లకు తాళాలు వేసి నేను సీతయ్యను నేను ఎవరిని గేటు లోపలికి రానివ్వ అని తాత్కాలిక ప్రిన్సిపాల్ ద్వారా హుకుం జారీ చేయడం జరిగినది స్థానిక రిపోర్టర్లు వివరాలు అడుగుదామని వెళ్లగా ఎవరికి పర్మిషన్ లేదు అన్నారు. విద్యార్థుల పాలిట ఈ ప్రిన్సిపాల్ శాపం గా మారినాడు, విద్యార్థులకు రావలసిన నిధులు అన్ని పక్కదారి మళ్లించడంలో చాలా నేర్పరి అని తల్లిదండ్రులు తెలిపినారు. ఈ ప్రిన్సిపాల్ పై ఏకంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫిర్యాదు చేశారు అంటే ఏ స్థాయిలో అతనిపైన అవినీతి ఆరోపణలు ఉన్నాయో, అర్థం అవుతుంది. నాడు కలెక్టర్ పాఠశాల విజిట్ చేయడానికి వచ్చినప్పుడు కొంతమంది ఉపాధ్యాయుల సహాయంతో విద్యార్థులను రూముల్లో వేసి బంధించి కలెక్టర్ ను కలవకుండా చేసి మిగతా విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసి కలెక్టర్కు మాత్రం అబద్దాలను నిజంగా చెప్పించిన చరిత్ర ఈ ప్రిన్సిపాల్ ది అని తల్లిదండ్రులు తెలిపినారు. ఏది ఏమైనా ఈ ప్రిన్సిపాల్ విధుల నుంచి తొలగించాలని, అధికారులను ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాశాఖ కమిషనర్ను తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఏది ఏమైనా ఒక చరిత్ర కలిగిన పాఠశాల ఒక గొప్ప మహానుభావుడు తెచ్చిన పాఠశాల నేడు రోడ్డుపైకి రావడం చాలా బాధాకరమని స్థానికులు తెలిపినారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ గారికి స్వాగతం పలికిన చౌటుప్పల్ బిజెపి నాయకులు







**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 09:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ మరియు రూరల్ శాఖ తరపున వరంగల్, ఖమ్మం, నల్గొండ,ఉపాధ్యాయ-అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి గారి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న గౌరవనీయ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్ గారికి, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారికి, చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వాగతం పలకడం జరిగింది. అదేవిధంగా పార్టీకి ఆకర్షితులై అంకిరెడ్డిగూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి, మరియు కొందరు టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ గారి సమక్షంలో పార్టీలో చేరినారు .ఈయొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులుకైరంకొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా బి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, గుజ్జుల సురేందర్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శులు ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకుని మల్లేష్ యాదవ్, కడవేరు పాండు,రాధారపు సత్తయ్య,పర్నె శ్రీను రెడ్డి,దిండు భాస్కర్, పప్పు వంశీ, రంగయ్య, బత్తుల మహేష్ గౌడ్,దామోదర్ రెడ్డి, మరియు పార్టీ సీనియర్ నాయకులు , పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొనడం జరిగింది.



# ముస్లింలతో బీసీలకు పోలికేలా?

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు
- నల్లగొండ జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలకు హాజరై దిశానిర్దేశం చేసిన సంజయ్



నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 09:
"బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? మీ జాతి ఏందన్నా.... మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మేం బొట్టు పెట్టుకుంటాం. మాకు జన్మ నక్షత్రం ఉంటుంది. గోత్రనామాలుంటాయి. మొలదారం కట్టుకుంటాం. ఇది మా జాతి. ఒక జాతికి, ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూర?త్వపు పార్టీ కాంగ్రెస్. అసలు హిందువులకు, ముస్లింలకు పోలికేమిటి? హిందువులు అడుక్కోవాలా? బిచ్చగాళ్లను చేద్దామనుకుంటున్నారా?" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసలు బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి? ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా? అంటూ మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు? వారి ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి హిందువులకు అన్యాయం చేసినప్పుడు హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందించకపోవడంవల్లే ఈరోజు ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీశాయన్నారు. అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యాయంపై సానుభూతి తెలుపుతుంటే... బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయని మండిపడ్డారు. బీసీలతోపాటు హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నేతలను హామీలెందుకు అమలు చేయలేదో నిలదీస్తూ గల్లాపట్టి అడగాలని పట్టభద్రులు, టీచర్లకు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపైన, బీసీ సంఘాల తీరుపైన నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన అభ్యర్థులే కరువయ్యారు. దేశ చరిత్రలో అధికార పార్టీకి మంచి అభ్యర్థులు కరువైపోవడం విచిత్రంగా ఉంది. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటైనయ్. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ సహా పలు అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ కాకుండా రక్షించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, అందుకు ప్రతిఫలంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ ను గెలిపించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోంది. రెండు పార్టీలు కలిసి బీజేపీని గెలవనీయకూడదని కుట్ర పన్నాయి. రెండు పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. నేనడుగుతున్నా.... కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? నిరుద్యోగ భృతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి కాంగ్రెస్ 56 వేల రూపాయలు బాకీ పడింది. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి 14 నెలల బకాయి ఇవ్వాలని నిలదీయండి. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కేవలం 25 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇచ్చి 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని దుష్ప్రచారం చేసుకున్నారు. మీ వద్దకు వచ్చే కాంగ్రెస్ నేతలను 2 లక్షల ఉద్యోగలేమయ్యాయని నిలదీయండి. 18 ఏళ్లు నిండి చదువుకునే ప్రతి మహిళకు స్కూటీ ఇస్తామన్నారు. ఒక్కటీ ఇవ్వలేదు. డిగ్రీ ఆపై చదువుకున్న మహిళలంతా మీ వద్దకు ఓట్లు అడగానికి వచ్చే కాంగ్రెస్ నేతలను స్కూటీ ఏమైందని నిలదీయండి.

విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నరు. ఓట్ల కోసం వచ్చే సీఎం, మంత్రులను భరోసా కార్డు ఎందుకివ్వలేదో, ఎప్పుడిస్తరో సమాధానం చెప్పాలని నిలదీయండి...

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయ్. పైసలివ్వనిదే సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేకుండా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేకపోవడతో విద్యార్థులంతా అల్లాడుతున్నరు. ఓట్ల కోసం మీ వద్దకొచ్చే కాంగ్రెస్ నేతలను మా భవిష్యత్తును దెబ్బతీయడానికి మీరెవ్వరని నిలదీయండి...

ఉద్యోగ, ఉపాధ్యాయులను నిండా ముంచుతున్న ప్రభుత్వం కాంగ్రెస్. రెండో పీఆర్సీ నివేదిక తెప్పించుకోకుండా, అమలు చేయకుండా గత బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగులను దారుణంగా మోసం చేసిందని చెప్పాలి. ఉద్యోగులకు 5 డి ఏ లు ఇవ్వకుండా తాత్సారం చేస్తోంది.

2023 మార్చి నుండి రిటైర్ అయిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా అందించలేదు. డబ్బులివ్వలేక ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ కాలాన్ని 65 ఏళ్ల కాలానికి పెంచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇట్లనే చేసింది. కాంగ్రెస్ అదే బాటలో నడుస్తూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న యువత భవిష్యత్తును నాశనం చేస్తోంది.

ఆఖరుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు జీపీఎఫ్ లో తాము దాచుకున్న సొమ్మును, కూడా ఇవ్వకుండా నెలల తరబడి సతాయిస్తూ వాళ్ల ఉసురు తీస్తోంది. ఉద్యోగులు తమ ఆరోగ్యం దృష్ట్యానో ,కుటుంబ అవసరాల దృష్ట్యానో ,పిల్లల పెళ్లిళ్ల కోసమో జిపిఎఫ్ లో దాచుకున్న వారి డబ్బులను వారే విత్ డ్రా చేసుకుందాం అంటే చెల్లించలేని అసమర్థత స్థితిలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి?

విద్యా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైపోయింది. రెగ్యులర్ ఎంఈఓలు, డిప్యూటీఈవోలు, రెగ్యులర్ డిఇవోలు లేక పర్యవేక్షణ లేక పాఠశాలలు దారుణంగా తయారయ్యాయి. సమీక్షలు లేవు. చదువు లేదు... అజమాయిషీ లేదు.. స్కూళ్లలో చాక్ పీసులకు పైసల్లేవ్... టాయిలెట్లు కడగడానికి స్కావెంజర్లు లేరు... ఆఖరికి విద్యాశాఖకు మంత్రి కూడా లేరు. అట్లాంటి పార్టీకి ఓటెందుకు వేయాలో చెప్పాలని నిలదీయండి...

ఇవన్నీ అడుగుతుంటే కుల గణన పేరుతో బీసీ జనాభాను తగ్గించే కుట్రకు తెరదీశారు. కేసీఆర్ సర్కార్ చేసిన ఎస్కేఎస్ సర్వేలో 51 శాతం బీసీల జనాభా ఉంటే.... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో 46 శాతానికి ఎట్లా పడిపోయినట్లు? ఎన్నికల సంఘం రాష్ట్రంలో 3.35 కోట్ల మంది ఓటర్లున్నారని చెబుతోంది. రేవంత్ సర్కార్ మాత్రం 3.7 కోట్ల మంది జనాభా మాత్రమే ఉన్నారని చెబుతోంది. మేధావులు, గణాంకాలు మాత్రం రాష్ట్ర జనాభా 4.3 కోట్లుందని అంటున్నారు. ఈ లెక్కన 60 లక్షల మంది ఎటుపోయినట్లు? కాంగ్రెస్ చంపేసిందా?

పైగా బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మీ జాతి ఏందన్నా.... మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మేం బొట్టు పెట్టుకుంటాం. మాకు జన్మ నక్షత్రం ఉంటుంది. గోత్రనామాలుంటాయి. మొలదారం కట్టుకుంటాం. ఇది మా జాతి. ఒక జాతికి, ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూర?త్వపు పార్టీ కాంగ్రెస్. అసలు హిందువులకు, ముస్లింలకు పోలికేమిటి? హిందువులు అడుక్కోవాలా? బిచ్చగాళ్లను చేద్దామనుకుంటున్నారా అసలు బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి? ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా? అంటూ మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు? వారి ఆధిపత్యమే కొనసాగుతుంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి హిందువులకు అన్యాయం చేసినప్పుడు హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందించకపోవడంవల్లే ఈరోజు ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీశాయి. అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యాయంపై సానుభూతి తెలుపుతుంటే... బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయి. బీసీలతోపాటు హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి. అట్లాగే కాంగ్రెస్ వచ్చాక మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తోందని, విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని చెప్పాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణ విద్యా వ్యవస్థ బందీ అయ్యిందని మరోసారి గట్టిగా చెప్పాలి. విద్యా కమిషన్ లో నక్సల్స్ భావజాలమున్న వాళ్లకు చోటు కల్పించారని చెప్పారు. చివరగా "గన్నుల పాలన కావాలా?.... పెన్నుల పాలన కావాలా?" ఆలోచించాలని కోరాలి. తెలంగాణకే కేంద్ర బడ్జెట్ లో అన్యాయం చేసిందని, నిధులు కేటాయించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. గత 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు కేటాయించిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధం. అట్లాగే తెలంగాణలోని గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులపై చర్చకు సిద్ధమా? శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా? చెప్పాలి...

# అణు వాణిజ్యం-విదేశీ విక్రేతలకే పరిహార బాధ్యత

**వెలుతురు, హైదరాబాద్ , ఫిబ్రవరి 9:**
అణు ఇంధనం, అణు విపత్తులకు పౌర బాధ్యతల చట్టం 2010 (సి.ఎల్.ఎన్.డి.ఎ-క్లండా)ను సవ రించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు ఇంధన ఉత్పత్తి రంగంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి మార్గం సుగమం చేయడమే అణుశక్తి చట్టానికి సవరణ ఉద్దేశం. నిజానికి అసలే అనుచితమైన ఆలోచన అది. ఏమైనా క్లండా చట్టానికి తలపెట్టిన సవరణ మరింత ప్రమాదకరమైనది. ప్రభుత్వ రంగంలోనైనా ప్రైవేటు రంగంలోనైనా అణు ప్రమాదమే సంభవిస్తే బలైన ప్రజలకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తాన్ని కోత కోసేందుకు ఉద్దేశించింది ఈ సవరణ.క్లండాను పార్లమెంటు 2010లో ఆమోదించింది. ఇండియా లోకి విదేశీ అణు రియాక్టర్లను దిగుమతి చేసుకోవాలన్నట్టయితే ఆ వాణిజ్యం సరఫరాలు జరగడానికి పౌర అణు పరిహార చట్టం తప్పనిసరి. పౌర అణు ఒప్పందంలో భాగంగా 10 వేల మెగావాట్ల అణు రియాక్టర్లను కొనుగోలు చేయడానికి యుపిఎ ప్రభుత్వం వాగ్దానం చేసింది. అయితే ఆ బిల్లును పార్లమెంటులో చర్చకు స్వీకరించినప్పుడు ఈ చట్టంలో తగిన న్యాయమైన నష్టపరిహారానికి తగిన ఏర్పాటు వుండాలనే గట్టి డిమాండు వచ్చింది. ఏదైనా అణు ప్రమాదమే జరిగితే దానికి బలైన బాధితులు త్వరితంగా తగినంతగా పరిహారం పొందడానికి అప్పుడే వీలుండాలంటే అది తప్పనిసరని కూడా డిమాండు ముందు కొచ్చింది. ఇందుకోసం 17(బి) అనే ఒక కొత్త నిబంధన అదనంగా చేర్చబడింది. ఆ రియాక్టర్ ఆపరేటర్లే గాక దాన్ని సరఫరాదార్లు కూడా పరిహారం చెల్లింపునకు బాధ్యత వహించాలని ఆ నిబంధనలో పొందుపర్చబడింది. 17(బి)ని మార్చడం ద్వారా ఈ చట్టాన్ని నీరుగార్చాలని ప్రభుత్వం ప్రయత్నించింది గానీ ప్రధానంగా వామపక్ష ఎంపీల గట్టి ప్రతిఘటన వల్ల ఆ పని చేయడంలో విఫలమైంది.

భోపాల్ విషాదం పాఠం: ఆ సమయంలో ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరగడానికి దారితీసిన ముఖ్యమైన అంశం ఒకటి వుంది. భోపాల్ విష వాయు లీక్ దురంతానికి బలైన వేలాది మంది బాధితులకు యూనియన్ కార్బయిడ్ కంపెనీ నుంచి మరింత పరిహారం ఇప్పించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు తిరస్కరించడమే ఆ విధంగా ఒత్తిడి పెరగడానికి కారణమైంది. చట్టం ప్రకారం అలాంటి డిమాండుకు ఆస్కారమే లేదని కోర్టు అభిప్రాయపడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత కొద్ది నెలల్లోనే జపాన్‌లో ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించింది. దాంతో కఠినమైన అణు పరిహార చట్టం అవసరం మరింతగా ముందుకొచ్చింది. 17(బి) వంటి నిర్దిష్టమైన నిబంధనలే లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు విదేశాల్లోని అణు పరికరాల సరఫరాదార్లు భారం వహించేలా చేయడం సాధ్యం కాదని భావించబడింది. నిరాకరణ, ఒత్తిడి: క్లండా చట్టం ఆమోదించిన తర్వాత విదేశాలలోని ముఖ్యంగా అమెరికాలోని అణు రియాక్టర్ల ఉత్పత్తిదార్లు వాటిని అమ్మడానికి గానీ ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి గానీ తిరస్కరించారు. సరఫరాదారులే పరిహార బాధ్యత స్వీకరించాలన్న నిబంధన అంతర్జాతీయ సూత్రాలకూ కాంట్రాక్టరు బాధ్యతలకు వ్యతిరేకమని వారు వాదించారు. విదేశీ కంపెనీలు తీసుకున్న ఈ వైఖరే భారత దేశంలో విదేశీ అణు రియాక్టర్ల స్థాపన నిర్వహణకు ప్రధాన ఆటంకమైంది. ఈ విధంగా సరఫరాదారు బాధ్యత వహించాలనే అంశాన్ని తోసిరాజనడానికి తర్వాతి సంవత్సరాలలో రకరకాల ప్రయత్నాలు జరిగాయి. 2015లో అమెరికా అధ్యక్షుడు ఒబామా బారత దేశం వచ్చినపుడు మోడీ ప్రభుత్వం క్లండా చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదనే వైఖరికే కట్టుబడింది. కావాలంటే మొత్తంగా ప్రమాద నిర్వహణ బాధ్యతలు చూడటానికి భారత అణు బీమా సమ్మిళిత నిధి ఏర్పాటు చేయవచ్చని సూచించింది. అయితే దీనికి కూడా విదేశీ అణు రియాక్టర్ల సరఫరాదారుల నుంచి సానుకూల స్పందన రాలేదు.



ఈ లొంగుబాటు పర్యవసానం?: క్లండా చట్టాన్ని సవరించవలసిందిగా అమెరికా ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ఒత్తిడికి చివరకు మోడీ సర్కారు లొంగిపోయింది. అణు రియాక్టర్ల నిర్మాణం, నిర్వహణ చేసేందుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించడమంటే అణు ప్రమాదాలకు అవకాశం మరింత పెంచుకోవడమే. ఇప్పటి వరకూ అణు రియాక్టర్లు ప్రభుత్వ రంగంలోనే భారత అణు శక్తి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వాటికి భద్రతా ప్రమాణాలు బాగా పాటించిన చరిత్ర వుంది. ఒకసారి గనక అణు ఇంధన ప్లాంట్లు ప్రైవేటు రంగం చేతుల్లోకి వచ్చేస్తే క్లండా చట్టం సవరణ వల్ల ఖరీదైన విదేశీ అణు రియాక్టర్ల సరఫరాకు అవకాశం కలిగిస్తుంది. అప్పుడు ప్రమాదం జరిగితే ఆ బాధ్యత మొత్తం వాటి యజమానులే చూసుకోవలసి వుంటుంది. అంతిమంగా దాని భారం, బాధ్యత భారత ప్రభుత్వంపైనే పడుతుంది. విదేశీ సరఫరాదార్లు ఎలాంటి బాధ్యత లేకుండా తప్పించుకోగలుగుతారు. క్లండా బిల్లును పార్లమెంటు చర్చించినప్పుడు ప్రమాదం బాధ్యత సరఫరాదారులపై వుండాలన్న నిబంధనను బిజెపి బలపర్చింది. కానీ ఇప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం ఆ వాగ్దానం నుంచి తప్పుకుంటున్నది. ఆ విధంగా చేయడం వల్ల భారతీయుల ప్రాణాలు పోయినా పట్టించుకోవలసిన అవసరం లేదనే సంకేతం పంపిస్తున్నది.

(మొదటి పేజీ తరువాయి..)

## చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి... ద

రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని బెదిరించారు. అందుకు రంగరాజన్ నిరాకరించడంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. తండ్రిపై జరుగుతున్న దాడిని అడ్డుకునేందుకు వచ్చిన రంగరాజన్ కుమారుడ్ని కూడా దుండగులు గాయపరిచారు. ఈ దాడిపై రంగరాజన్, చిలుకూరు ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని పలు హిందూ సంఘాలు ఖండించాయి. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

## ఆర్థోపెడిక్ వాకథాన్ కార్యక్రమంను ప్రారంభించిన మంత్రి పొన్నం








సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ ప్రదీప్ మూనోట్ ,శిల్ప మునోట్ కార్యక్రమం నిర్వహిస్తున్నముంబయికి చెందిన స్వచ్ఛంద సంస్థ ఎస్బీఎస్ కి అభినందనలు తెలిపారు,చిన్న చిన్న ప్రమాదాలకు కాళ్లు విరిగే పరిస్థితులు వస్తున్నాయన్నారు,సమస్య రాకముందే ఎముకలకు సంబంధించినా సమస్యల పై పరీక్షలు చేయించాలి.ఎముక బలంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారం పై వైద్యులను అడిగి తెలుసుకోవాలి,ఈ కార్యక్రమం ద్వారా ఆర్థోపెడిక్ పై అవగాహన కల్పిస్తున్నారుదీని ద్వారా మరో 50 మందికి చెప్పి అవగాహన కల్పించాలి,ఈ వాకథాన్ లో 3,5,7 కిమీ పరుగు నిర్వహించారు, మేము గత నెలలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ మంత్ చేశాం.. దాని వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాము ఇది కూడా అలాంటి కార్యక్రమమే.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న వారికి ,పాల్గొన్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు.

# అమల్లోకి రానున్న పీ4 విధానం

**విజయవాడ, ఫిబ్రవరి 9, వెలుతురు:**



పేదరిక నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పీ4 విధానం (పబ్లిక్- ప్రైవేట్- పీపుల్స్- పార్ట్నర్‌షిప్)పై విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. ఏపీలో పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారు. పీ-4 ద్వారా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలకు, ఆర్థికంగా బలంగా ఉన్న 10 శాతం మంది స్వయం ఉపాధి పొందేలా చేయూత నందించాలని చంద్రబాబు పిలుపునిచ్చారుపీ-4లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ ఓ వీడియోను 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ పార్టీ. ఇక అటు జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ స్పందించింది. "సిట్ పడింది.. తగలబడింది"? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై అంటూ టీడీపీ సంచలన ట్వీట్ చేసింది. ఉదయం లిక్కర్ స్కాంలో సిట్ పడింది.. రాత్రికి తాడేపల్లి ప్యాలెస్ బయట తగలబడిందంటూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది టీడీపీ. దీంతో? జగన్ ఇంటి వద్ద అగ్ని ప్రమాదంపై టీడీపీ పార్టీ పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది.అందుకోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు సేకరించి, తగిన మార్పులు చేర్పులు చేసిన అనంతరం ఏపీలో పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్లానింగ్ శాఖపై సచివాయంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వీరందర్నీ ఒక ప్లాట్‌ఫాం కిందకు తెచ్చి రాష్ట్రంలో ఉగాది నుంచి పీ4 విధానం అమలు చేస్తామన్నారు. దాంతోపాటు ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి, వారికి సాయం చేస్తామన్నారు. అందుకు అవసరమైన డేటాను సేకరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని... అలా ఆసక్తి ఉన్న వారిని ఆహ్వానించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా పేదరిక నిర్మూలనకు పీ4 మోడల్‌ను రాష్ట్రంలో ఆవిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. ఈ సరికొత్త విధానం అమలు ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు సీఎం చంద్రబాబు. ఈ సమీక్షలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.